లా విద్యార్థినిపై లైంగిక వేధింపులు?

- న్యాయ కళాశాలలో ఘటన
- జాతీయ ఎస్సీ కమిషన్‌కు ఫిర్యాదు
- కొత్తపల్లి స్టేషన్‌లో కేసు నమోదు

రాంనగర్, డిసెంబర్ 19 : జిల్లాలోని ఓ న్యాయ కళాశాలలో విద్యార్థినిపై నాన్ టీచింగ్ స్టాఫ్ లైంగిక వేధింపులకు పాల్పడుతున్న ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. విషయం కళాశాల ప్రిన్సిపాల్‌కు చెప్పినా న్యాయం జరగకపోవడంతో సదరు విద్యార్థిని జాతీయ ఎస్సీ కమిషన్‌కు గత నెల 30న ఫిర్యాదు చేయగా.. అక్కడి నుంచి వచ్చిన ఆదేశాలతో కొత్తపల్లి పోలీస్‌స్టేషన్‌లో నమోదైంది. వివరాలిలా ఉన్నాయి. జిల్లాలోని ఓ న్యాయ కళాశాలలో విద్యనభ్యసిస్తున్న తనతో అక్కడే పనిచేస్తున్న నాన్ టీచింగ్ స్టాఫ్ కొలిపాక వెంకటేశ్వర్లు అమర్యాదగా ప్రవర్తించడమే కాకుండా లైంగిక వేధింపులకు పాల్పడ్డారని ఓ విద్యార్థిని ఫిర్యాదులో పేర్కొంది. కులం పేరు పెట్టి దూషించడమే కాకుండా.. చెప్పినట్టు వినకపోతే చదువు ముందుకు సాగకుండా చేస్తానని బెదిరింపులకు పాల్పడినట్టు తెలిపింది. ఈ విషయాన్ని కళాశాల ప్రిన్సిపాల్‌తోపాటు ఇతరుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోలేదని పేర్కొంది. తన ఫిర్యాదుతో చేష్టలు మానుకోకపోగా.. వెంకటేశ్వర్లు ఇంకా రెట్టింపు చేశారని ఆవేదన వ్యక్తం చేసింది. అతని వికృత చేష్టలు రోజురోజుకూ పెరిగాయని, తాను చెప్పిన పని చేయాల్సిందేనంటూ బెదిరించాడని వెల్లడించింది. ఈ విషయంపై న్యాయం జరగడం లేదని అందుకే.. జాతీయ ఎస్సీ కమిషన్‌కు ఫిర్యాదు చేస్తున్నట్టు చెప్పింది. కాగా, విద్యార్థిని ఫిర్యాదును పరిగణలోకి తీసుకున్న జాతీయ కమిషన్ ఈ ఘటనపై పూర్తి స్థాయి విచారణ జరిపి నివేదిక అందించాలంటూ.. ఈ నెల 11న ఆదేశాలు జారీచేసింది. ఈ మేరకు సెక్రటరీ బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా, సెక్రటరీ తెలంగాణ ఉన్నత విద్యా కౌన్సిల్‌తో పాటు శాతవాహన యూనివర్సిటీ వైస్ చాన్సలర్, కరీంనగర్ పోలీస్ కమిషనర్‌కు నోటీసు రూపంలో ఆదేశాలు ఇచ్చింది. ఈ మేరకు కొలిపాక వెంకటేశ్వర్లపై లైంగిక వేధింపుల కింద కేసు నమోదైంది.

ఆ కళాశాలలో ఏం జరుగుతుంది?

సదరు విద్యార్థిని తనకు జరిగిన అన్యాయంపై జాతీయ ఎస్సీ కమిషన్‌కు ఫిర్యాదు చేయడమే కాకుండా.. ఆ కళాశాలలో పలు అక్రమాలు జరుగుతున్నాయని అందులో పేర్కొంది. నిజానికి లైంగిక వేదింపులు అనేవి తన ఒక్కదానికి మాత్రమే జరుగుతున్నవి కావని, చాలా మంది ఇబ్బందులు పడుతున్నారని, అయితే వివిధ రకాలుగా బెదిరింపులకు దిగుతుండడంతో చాలా మంది భయపడి ముందుకు రావడం లేదని తెలిపింది. జిల్లాకేంద్రానికి కూత వేటు దూరంలో ఉన్న న్యాయ కళాశాలలో జరుగుతున్న వ్యవహారంలో పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు కావడంతోపాటు ఇటు పోలీసు కమిషనర్, అటు శాతవాహన వీసీ పూర్తి స్థాయి విచారణ జరిపితే.. వాస్తవాలు నిగ్గుతేలే అవకాశాలున్నాయి. మొత్తంగా తాజా ఫిర్యాదు కలకలం రేపుతున్నది.

రేపు నగరపాలక సంస్థ సర్వసభ్య సమావేశం

కార్పొరేషన్, డిసెంబర్ 19 : కరీంనగర్ నగరపాలక సంస్థ పాలకవర్గ సర్వసభ్య సమావేశాన్ని ఈ నెల 21న నిర్వహించనున్నారు. వచ్చే నెల 29తో ప్రస్తుత పాలకవర్గ పదవీకాలం ముగియనున్న నేపథ్యంలో ఈ సమావేశం నిర్వహిస్తున్నారు. అందులో సుమారుగా రూ. 20 కోట్లతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు ఆమోదం తీసుకోవడంతో పాటు నగరపాలక సంస్థకు ఆదాయ వనరులను సమకూర్చేందుకు అవసరమైన ఇతర పనులకు సంబంధించి కూడా సమావేశంలో చర్చించనున్నారు. అలాగే పెండింగ్ పనులకు సంబంధించిన అంశాలతో కూడిన ఎజెండాను అప్పటికే పాలకవర్గ సభ్యులకు పంపిణీ చేశారు.

NOTICE
IN THE COURT OF THE HON'BLE PRL. DISTRICT JUDGE, RAJANNA-SIRCILLA AT SIRCILLA
A.S. No. 14 of 2024
Between:-
Mudham Ravi ...Appellant-plaintiff.
And
Chitneni Rama Rao & others ...Respondents/defendants
To,
R1. Chitneni Rama Rao, S/o late Kantha Rao, aged 78 years, occupation: Rtd. Employee, H.No. 2-10-1975, Kurmawada, Near Beerappa Temple, Jyothinagar, Karimnagar proper, Karimnagar District.
R3. Chitneni Prakash Rao, S/o late Kantha Rao, aged 62 years, occupation: Advocate, H.No. 10-2-883/1, near Sagar Memorial School, Beside RTC Work shop, Vidyanagar locality, Karimnagar proper, Karimnagar District.
Take notice that the above named appellant/plaintiff filed above appeal suit against you and above appeal suit is posted on: 10-1-2025 at 10-30 A.M. for your appearance.
So, you have to appear personally or through advocate on said date and time before the above court failing which case will be decided in your absence.
" By order of the court "
Sd/- **Kodam Satyanarayana,**
Advocate, Sircilla. Cell: 9396911441

నమస్తే తెలంగాణ CLASSIFIED
CHANGE OF NAME
★My Son, THOUTU AKHIL S/o THOUTU KANAKAIAH, THOUTU MANGA (Mother), Age 16 Year, Student of Class 10th, shall henceforth be known as THOUTU AKHIL, S/o THOUTU LACHAIAH, THOUTU BHAGYA (Mother)
NTK-0000

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం
200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి
50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

మౌలిక సదుపాయాలు కల్పిస్తాం

మేయర్ సునీల్‌రావు

నగరంలోని మల్టీపర్పస్ పార్కులో పనులను పరిశీలిస్తున్న మేయర్ యాదగిరి సునీల్‌రావు

కార్పొరేషన్, డిసెంబర్ 19 : నగరంలో పేదలు నివసించే ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు అన్నివిధాలా కృషి చేస్తున్నామని నగర మేయర్ యాదగిరి సునీల్‌రావు అన్నారు. గురువారం 14వ డివిజన్‌లో రూ.16.50 లక్షల నిధులతో సీసీ రోడ్లు, డ్రైనేజీ పైపులైన్ నిర్మాణం పనులకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నగర వ్యాప్తంగా పేద ప్రజలు నివసించే డివిజన్లను ప్రాధాన్యతగా తీసుకొని పెద్ద ఎత్తున నిధులు కేటాయించి, పూర్తిస్థాయి లో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా నగరపాలక సంస్థ పని చేస్తుందన్నారు. తమ పాలకవర్గం ఐదేళ్లపాలనలో నగరాన్ని దాదాపు రూ. 1200 కోట్ల నిధులతో వివిధ రకాల అభివృద్ధి పనులు చేసి, నగర రూపు రేఖలు మార్చామన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మహేశ్, ఈఈ సుబ్రహ్మణ్యం, డీఈ లచ్చిరెడ్డి, డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.

ఈ నెలాఖరులోగా పార్కును ప్రారంభిస్తాం

మల్టీపర్పస్ పార్కును ఈ నెలాఖరులోగా ప్రారంభిస్తామని నగర మేయర్ యాదగిరి సునీల్‌రావు స్పష్టం చేశారు. రూ.13 కోట్లతో సకల సౌకర్యాలు కల్పిస్తూ మల్టీపర్పస్ పార్క్‌ను సుందరంగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. పార్కు పనులను గురువారం కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్‌తో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ప్రస్తుతం పనులు చివరి దశలో ఉన్నాయని చెప్పారు. స్థానిక కార్పొరేటర్ వీ రమణరావు, కే శ్రీనివాస్, అఖిల్ ఫిరోజ్, నాయకులు తుల బాలయ్య, సుధగోని కృష్ణా గౌడ్, ఎస్ఈ రాజ్‌కుమార్, ఈఈ యాదగిరి, డీఈ అయూబ్ ఖాన్, ఏఈ గఫర్ పాల్గొన్నారు.

మోడ్రన్ కాలనీగా తీర్చిదిద్దాం

నగరంలోని హౌసింగ్ బోర్డు కాలనీని మోడ్రన్ కాలనీగా తీర్చిదిద్దామని నగర మేయర్ యాదగిరి సునీల్ రావు తెలిపారు. హౌసింగ్ బోర్డు కాలనీలో 425 లైట్లను గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, గతంలో ఈ కాలనీకి రావాలంటేనే ప్రజలు భయపడే పరిస్థితి ఉండేదన్నారు. అలాంటి పరిస్థితి నుంచి అభివృద్ధి బాట పట్టిందన్నారు. స్మార్ట్ సిటీలో భాగంగా అభివృద్ధి చేశామని చెప్పారు. ప్రజల ఆరోగ్యం కోసం ప్రైమరీ హెల్త్ సెంటర్ భవనాన్ని సాంక్షన్ చేశామని తెలిపారు. త్వరలోనే మొత్తం 24 గంటల మంచి నీటి సరఫరాను ప్రారంభిస్తామని చెప్పారు. కార్పొరేటర్లు ఆకుల పద్మ ప్రకాశ్, మాలతి సంపత్, డీఈ అయూబ్ ఖాన్, గఫర్, తదితరులున్నారు.

మాలల ముందస్తు అరెస్టులు

అసెంబ్లీ ముట్టడికి వెళ్లకుండా అడ్డుకున్న పోలీసులు

ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా మాల మహానాడు ఇచ్చిన పిలుపు మేరకు అసెంబ్లీ ముట్టడికి తరలేందుకు సిద్ధమైన మాలలను పోలీసులు నిర్బంధించారు. జిల్లా వ్యాప్తంగా ఎక్కడికక్కడ అరెస్టులు చేసి, పోలీసుస్టేషన్లకు తరలించారు.

హుజూరాబాద్ టౌన్, డిసెంబర్ 19 : ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా అసెంబ్లీ ముట్టడికి మాల మహానాడు పిలుపునిచ్చిన నేపథ్యంలో హుజూరాబాద్ మాల మహానాడు నాయకులను అసెంబ్లీ ముట్టడికి గురువారం వెళ్లకుండా పోలీసులు అడ్డుకొని, అరెస్టు చేశారు. ఈ సందర్భంగా మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షుడు సొల్లు బాబు మాట్లాడుతూ, ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా పార్లమెంట్‌లో చట్టం చేయాలని డిమాండ్ చేశారు. అరెస్టు అయిన వారిలో మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షుడు సొల్లు బాబు, మాల ఉద్యోగుల సంఘం నాయకులు సతీశ్, పసుల స్వామి, కోడిగుటి ప్రవీణ్, నరసింగం, రవి ఉన్నారు.

తెలంగాణచౌక్, డిసెంబర్19 : ఎస్సీ వర్గీకరణ వ్యతిరేకిస్తూ అసెంబ్లీ ముట్టడికి బయలుదేరిన మాల మహానాడు నాయకులను త్రీ టౌన్ పో లీసులు ఉదయం అదుపులోకి తీసుకున్నారు. మాల మహానాడు నాయకుడు మద్దె రాజేందర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఒకే వర్గానికి కొమ్ముకాస్తుందని ఆరోపించారు.

తెలంగాణచౌక్: త్రీ టౌన్ పోలీసుల అదుపులో నాయకులు

వీణవంక, డిసెంబర్ 19 : అసెంబ్లీ ముట్టడికి యత్నించిన మాల సంఘం నాయకులను పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు. ఇక్కడ మాల హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు తప్పెట రమేశ్, జిల్లా ప్రధానకార్యదర్శి పోతుల సురేశ్, మండలాధ్యక్షుడు కర్నె నర్సయ్య, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

కల్వలపై అసెంబ్లీలో చర్చ

వీణవంక, డిసెంబర్ 19 : మండలంలోని పలు గ్రామాలకు సాగునీటికి ఆధారంగా ఉన్న కల్వల ప్రాజెక్ట్‌పై హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి అసెంబ్లీలో చర్చించారు. శంకరపట్నం మండలం కల్వల శివారులో ఉన్న ప్రాజెక్ట్‌కు గత వానకాలం కురిసిన వర్షాలకు గండిపడగా నీరు వృథాగా పోయి సాగునీటికి ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. శంకరపట్నం మండలంతోపాటు వీణవంక, జమ్మికుంట మండలాల్లోని పలు గ్రామాలకు వేలాది ఎకరాలకు జీవనాధారమైన కల్వల ప్రాజెక్ట్‌కు వెంటనే మరమ్మతులు చేపట్టాలని, గతంలో మంజూరైన రూ.70 కోట్లను వెంటనే విడుదల చేయాలని కోరారు. గత కొంత కాలంగా స్థానిక ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి ప్రభుత్వానికి విన్నవించడంతో పాటు గురువారం అసెంబ్లీలో కోరగా రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖా మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి స్పందించారు. త్వరలోనే కల్వల ప్రాజెక్ట్ అంశాన్ని పరిశీలించి, నిధులు మంజూరు చేస్తామని చెప్పినట్లు పేర్కొన్నారు.

తాగునీటి సరఫరాలో అంతరాయం

కార్పొరేషన్, డిసెంబర్ 19 : నగరంలోని లో లెవెల్ పరిధిలోని భగత్‌నగర్ రిజర్వాయర్ పరిధిలో 600 ఎంఎం డయా పైప్‌లైన్ మరమ్మతులు సాగుతుండడంతో తాగునీటి సరఫరాలో శుక్ర, శనివారాల్లో అంతరాయం ఉంటుందని ఈఈ యాదగిరి ఒక ప్రకటనలో తెలిపారు. భగత్‌నగర్ రిజర్వాయర్ పరిధిలోని 13,33, 34, 35, 51, 52, 53, 54 డివిజన్లల్లో నీటి సరఫరా ఉండదని తెలిపారు. ఈ ప్రాంత ప్రజలు తాగునీటిని పొదుపుగా వాడుకోవాలన్నారు.

అమిత్‌షా వ్యాఖ్యలపై ఆగ్రహం

- దళిత, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసనలు
- పలుచోట్ల దిష్టిబొమ్మల దహనం

పార్లమెంట్‌లో అంబేద్కర్‌ను కేంద్ర మంత్రి అమిత్‌షా హేళన చేస్తూ వ్యాఖ్యలు చేశారని దళిత, బహుజన సంఘాల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు గురువారం జిల్లా వ్యాప్తంగా నిరసనలు తెలిపారు. పలుచోట్ల ఆయన దిష్టిబొమ్మలను దహనం చేశారు. పార్లమెంట్ సభ్యత్వం, మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు.

హుజూరాబాద్ టౌన్, డిసెంబర్ 19: పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా పార్లమెంట్‌లో బీఆర్ అంబేద్కర్‌పై చేసిన వ్యాఖ్యలను ఖండి స్తూ ప్రజా సంఘాల నాయకులు నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్ర రవీందర్, సొల్లు బాబు, లంకదాసరి లావణ్య, కొలిపాక శంకర్, మిడిదొడ్డి రాజు, ఎర్ర రమేశ్, కడారి తిరుమల, సొల్లు సునీత, వేల్పుల ప్రభాకర్, మోరె సతీష్, ఇల్లందుల సమ్మయ్య, సంధ్యల వెంకటేశ్వర్లు, దాట్ల ప్రభాకర్, తిప్పారపు భువనచందర్, రేణికుంట్ల సందీప్, చిట్యాల రేవంత్, ఎండీ అప్సర్, రాజయ్య, రత్నం, లంకదాసరి ప్రవీణ్, సదానందం పాల్గొన్నారు. అలాగే ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు.

శంకరపట్నం: అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేస్తున్న నాయకులు

రామడుగు, డిసెంబర్ 19: రామడుగు మండలకేంద్రంలో మాల మహానాడు ఆధ్వర్యంలో అమిత్‌షా దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు శంకర్, మాల మహానాడు మండలాధ్యక్షుడు పల్లాటి చంద్రయ్య, ఎస్సీ విభాగం సీనియర్ వైస్ చైర్మన్ వెన్నం రాజమల్లయ్య, నాయకులు కిషన్‌చందర్, అనంతరాజు, అశోక్‌కుమార్, రమేశ్, దీపక్, మోహన్‌రావు, చంద్రమోహన్, తిరుపతి, రామస్వామి ఉన్నారు.

శంకరపట్నం, డిసెంబర్ 19: మండల కేంద్రంలో అమిత్ షా క్షమాపన చెప్పాలని బీసీ ఆజాదీ యూత్ ఫెడరేషన్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు జక్కని సంజయ్ కుమార్ డిమాండ్ చేశారు. నాయకులు పాల్గొన్నారు.

జమ్మికుంట, డిసెంబర్ 19: జమ్మికుంటలో తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం హుజూరాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి రాచపల్లి సాగర్ అమిత్ షా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అమిత్‌షాపై చర్యలు తీసుకోకుంటే దేశవ్యాప్త అందోళనలు చేపడతామని హెచ్చరించారు.

తెలంగాణ చౌక్‌లో..

తిమ్మాపూర్ , డిసెంబర్ 19: మండలంలోని మొగిలిపాలెం గ్రామం లో యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు ఎలుకపల్లి సిద్ధార్థ ఆధ్వర్యంలో యువకులు అమిత్ షా దిష్టిబొమ్మ దహనం చేశారు. కార్యక్రమంలో నాయకులు జొన్నగడ్డల లింగయ్య, జక్కుల శ్రీనివాస్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

తెలంగాణచౌక్ ,డిసెంబర్ 19 : బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి నిషాని రామచంద్రం ఆధ్వర్యంలో నగరంలోని తెలంగాణ చౌక్‌లో నిరసన చేపట్టారు. బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు నల్లాల శ్రీనివాస్, నాయకులు మల్లయ్య, సతీశ్,రమేశ్, ప్రభాకర్ పాల్గొన్నారు. కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా అధ్యక్షుడు తిప్పారపు సురేశ్ ఆధ్వర్యంలో అమిత్ షా దిష్టి బొమ్మను దహనం చేయడానికి ప్రయత్నంచగా, పోలీసుల అడ్డుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులురాజు, కనుకరాజు, సతీష్ పాల్గొన్నారు.

కరీంనగర్ రూరల్ : మండలంలో అంబేద్కర్‌ను పార్ల మెంట్ సాక్షిగా అమిత్‌షా అనుచిత వ్యాఖ్యలు చేయడం దుర్మార్గమని ఎంఐఎం పార్టీ నగర అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ అన్నారు. అమిత్‌షా అంబేద్కర్‌పై చేసిన వ్యాఖ్యలను ఖండించారు.

స్కూల్ నుంచి వస్తూ మృత్యుఒడికి

చిగురుమామిడి, డిసెంబర్ 19: స్కూల్ నుంచి అక్కతో ఇంటికి వస్తున్న చెల్లెలు అనుకోని రీతిలో మృత్యుఒడికి చేరింది. ఎస్ఐ బండి రాజేష్ వివరాల ప్రకారం.. బొమ్మనపల్లికి చెందిన బొల్లి మహేశ్, సుమలత దంపతులకు ఇద్దరు కూతుళ్లు. పెద్దకూతురు అమూల్య ఆరో తరగతి, చిన్న కూతురు మహి (7) రెండో తరగతి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్నారు. సాయంత్రం పాఠశాల ముగియడంతో అక్కతో పాటు చెల్లె స్కూల్ నుంచి వస్తున్నది. ఇంటికి సమీపంలోనే పాల వ్యాన్ వెనక నుంచి ఢీకొన్ని మహి అక్కడికక్కడే మృతి చెందింది. చెల్లెనూ అక్క గట్టిగా రోదించింది. ఇంట్లో ఉన్న తల్లిదండ్రులు కూతురు ఏడుపు విని అక్కడికి చేరుకొని గుండెలవిసేలా రోదించారు. మహేశ్ పిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు.

అంబేద్కర్ పేరుతోనే రాజకీయ పార్టీల మనుగడ

తెలంగాణచౌక్, డిసెంబర్19 : బీఆర్ అంబేద్కర్ పేరు లేకుండా రాజకీయ పార్టీలు తమ మనుగడను కొనసాగించలేవని ప్రజా మిత్ర ప్రోగ్రెసివ్ డెమోక్రటిక్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షుడు కొరివి వేణుగోపాల్ స్పష్టం చేశారు. ప్రెస్ భవనంలో గురువారం ఫ్రంట్ సభ్యులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. రాజ్యాంగ మీద రాజ్యసభలో జరుగుతున్న చర్చ సందర్భంగా బీఆర్ అంబేద్కర్‌పై అమిత్‌షా చేసిన వాఖ్యాలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఫ్రంట్ సభ్యులు చంద్రయ్య, శ్రీధర్, రవీందర్, బాపురెడ్డి,పాల్గొన్నారు.

ఎస్‌సీఈఆర్‌టీ సైన్స్ సెమినార్‌లో పేపర్ ప్రజంటేషన్‌కు పారమిత ఉపాధ్యాయుడు ఎంపిక

కార్పొరేషన్, డిసెంబర్ 19 : తెలంగాణ ఆధ్వర్యంలో ఈ నెల 21 నిర్వహిస్తున్న స్టేట్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ (ఎస్‌సీఈఆర్‌టీ) రాష్ట్ర స్థాయి సెమినార్ పేపర్‌ను సమర్పించేందుకు నగరంలోని పారమిత హెరిటేజ్ పాఠశాలకు చెందిన గణితశాస్త్ర ఉపాధ్యాయుడు లలిత్ మోహన్ సాహు ఎంపికయ్యారని పాఠశాల డైరెక్టర్ హన్మంతరావు తెలిపారు. గణితాన్ని ఆనందదాయకమైన సాహసంగా మార్చడంలో వేద గణితం అనే అంశంపై ఆయన తమ పరిశోధన పత్రాన్ని సమర్పించనున్నారని తెలిపారు. ఈ పరిశోధన పత్రం ప్రాథమికంగా వేద గణితాన్ని గణిత అభ్యాసంలోకి తీసుకురావడంతో కలిగే ప్రయోజనాలపై దృష్టి సారించిందన్నారు. ఈ సెమినార్‌కు ఎంపికైన సాహుని పారమిత విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఈ ప్రసాదరావు ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా డైరెక్టర్స్ రశ్మిత, ప్రసూన, అనూకర్ రావు, ప్రసాద్, రాకేశ్, వినోద్‌రావు, హన్మంతరావు, ప్రిన్సిపాల్ గోపీకృష్ణ హర్షం వ్యక్తం చేశారు.

ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలి

మానకొండూర్, డిసెంబర్ 19 : విద్యుత్ పునరుద్ధరణ పనుల్లో వినియోగదారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా విద్యుత్‌శాఖ అధికారులు, సిబ్బంది చర్యలు తీసుకోవాలని టీజీఎన్‌పీడీసీఎల్ (సీజీఆర్ఎఫ్–1) చైర్ పర్సన్ ఎన్ వీ వేణుగోపాలాచారి ఆదేశించారు. గురువారం మానకొండూర్ సబ్‌స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన విద్యుత్ వినియోగదారుల సదస్సు కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. గ్రామాల్లో కాలిపోయిన ట్రాన్స్‌ఫార్మర్లను తొలగించి 24 గంటల్లో కొత్త వాటిని అమర్చాలని సూచించారు. విద్యుత్ పునరుద్ధరణ, వోల్టేజీ హెచ్చుతగ్గులు లాంటి పనులను వేగవంతంగా పూర్తిచేయాలన్నారు. ఈ సదస్సులో వివిధ సమస్యలు పరిష్కారించాలని కోరుతూ 4 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. వీటిని పరిశీలించి, సమస్యలను త్వరగా పరిష్కారిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కే రమేశ్ మెంబర్ (టెక్నికల్) వరంగల్, అర్ చరణ్‌దాస్ మెంబర్ (ఫైనాన్స్) వరంగల్, కరీంనగర్ ఎస్ఈ రమేశ్ బాబు, రూరల్ డీఈ తిరుపతి, ఏడీఈ శ్రీనివాస్, మానకొండూర్, చెంజర్ల, అల్గునూర్ సెక్షన్ల ఏఈలు సత్యనారాయణ, లక్ష్మణామూర్తి, వీరాచారి పాల్గొన్నారు.

పాఠశాల తనిఖీ

మానకొండూర్ రూరల్, డిసెంబర్ 19 : మండలంలోని పచ్చునూర్ జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో స్కూల్ కాంప్లెక్స్ ఇంగ్లిష్ సబ్జెక్ట్ యూపి లెవల్ సమావేశాన్ని ప్రధానోపాధ్యాయుడు రాజభాను చంద్ర ప్రకాశ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశానికి డీఈవో సీహెచ్ జనార్దన్ రావు హాజరై సంతృప్తి వ్యక్తం చేశారు. సమావేశాన్ని ఉద్దేశించి డీఈవో మాట్లాడుతూ ఉపాధ్యాయులు సమాజానికి, విద్యార్థులకు వారధిలాగా పని చేయాలని అభిప్రాయం వ్యక్తం చేశారు. పలు అంశాలపై కులంకుశంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు ఉన్నారు.

కొత్తపల్లి మున్సిపల్ ఇంజనీర్‌కు అవార్డ్

అవార్డు అందుకున్న రమేశ్

కొత్తపల్లి, డిసెంబర్ 19: చేంజ్ మేకర్స్ కన్‌క్లేవ్ అవార్డుకు కొత్తపల్లి మున్సిపల్‌కు చెందిన ఎన్విరాల్ ఇంజనీర్ రమేశ్ ఎంపిక య్యాడు. 2021–24 సంవత్స రంలో స్వచ్ఛభారత్ మిషన్‌లో భాగంగా స్వచ్ఛత కార్యక్రమాలు, స్వచ్ఛ కార్యక్ర మాలు, సాలిడ్ వేస్ట్‌మేనేజ్‌మెంట్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచాడు. గురువారం ఢిల్లీలోని సిల్వర్ హాక్ హాల్‌లో సెంటర్ ఫర్ సైన్స్ ఎన్విరాన్‌మెంట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమమంలో స్వచ్ఛభారత్ మిషన్ జాయింట్ సెక్రటరీ డా రూపామిశ్రా చేతుల మీదుగా ఆయన ఈ అవార్డును అందుకున్నాడు.

సీఐటీడీలో ఉచిత శిక్షణ

ముకరంపుర, డిసెంబర్ 19: జిల్లా కేంద్రంలోని సెంట్రల్ ఇన్స్ స్టిట్యూట్ ఆఫ్ టూల్ డిజైన్(సీఐటీడీ) ఎక్స్ టెన్షన్ సెంటర్ లో బీటెక్, డిప్లొమా విద్యార్థులు, యువ ఇంజినీర్లకు ఉపాధి, నైపుణ్యాభివృద్ధి శిక్షణా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు కేంద్రం ఫ్యాకల్టీ డాక్టర్ జే వెంకట రాజేశ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నెల 23 నుంచి ప్రారంభమయ్యే ఉచిత శిక్షణ కార్యక్రమంలో డేటా స్టాటిస్టిక్స్, అనాలిటిక్స్(పైథాన్), ఆటో క్యాడ్ పై ఉచిత శిక్షణతో పాటు ప్రాక్టికల్ శిక్షణ ఇస్తున్నట్టు తెలిపారు. శిక్షణ పొందిన వారికి సర్టిఫికెట్లు అందిస్తామని, వీటి ద్వారా పరిశ్రమల్లో ఉద్యోగావకాశాలు పొందవచ్చని తెలిపారు. మరిన్ని వివరాల కోసం ఫ్యాకల్టీ డాక్టర్ జే వెంకటరాజేశ్ 9440281879 ఫోన్ నెంబర్: 0878-2931803లేదా ఈ మెయిల్ ఐడీ:karimnagar@ citdindia.orgలో సంప్రదించాలని సూచించారు.

'సురక్ష'లో అరుదైన శస్త్ర చికిత్స

జమ్మికుంట, డిసెంబర్19ః పట్టణంలోని సురక్ష మల్టీ స్పెషాలిటీ దవాఖానలో వైద్యులు అరుదైన శస్త్ర చికిత్స చేశారు. ఓ మహిళ కడుపులో ఉన్న 3 కిలోల కణితిని తొలగించి ప్రాణాలు కాపాడారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం వెంట్రావుపల్లి గ్రామానికి చెందిన 44ఏళ్ల మహిళ గత కొద్ది కాలంగా కడుపునొప్పితో బాధ పడుతున్నది. ఇటీవల పట్టణంలోని సురక్ష దవాఖాన నిర్వాహకురాలు డాక్టర్ స్వర్ణలత వద్దకు వచ్చింది. బాధితురాలికి డాక్టర్, స్కానింగ్ చేయించింది. గర్భాశయంలో కణితి ఉందని రిపోర్టులో తేలింది. గురువారం వైద్యులు స్వర్ణలత, వంశీకృష్ణ, సుమన్ బృందం శస్త్ర చికిత్స విజయవంతంగా పూర్తి చేశారు.

ఎమ్మెల్సీ అభ్యర్థి ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ

మధురానగర్‌లో బైక్‌ర్యాలీలో నరేందర్‌రెడ్డి

గంగాధర, డిసెంబర్ 19 : ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని మధురానగర్ చౌరస్తా నుంచి వేములవాడ వరకు గురువారం బైక్ ర్యాలీని తీశారు. మధురానగర్‌లోని శుభమస్తు ఫంక్షన్ హాల్ నుంచిలు బైక్ ర్యాలీ ప్రారంభం కాగా, నరేందర్‌రెడ్డి జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. అనంతరం చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి, నివాళులర్పించారు. చౌరస్తాలో స్థానిక యువకులు బైక్ ర్యాలీకి ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకు మొదటి ప్రాధాన్యత ఓటును వేసి, గెలిపిస్తే నిరుద్యోగ సమస్యలపై పోరాటం చేస్తానన్నారు.

మనస్తాపంతో మహిళ ఆత్మహత్య

హుజూరాబాద్ టౌన్, డిసెంబర్ 19 : పట్టణంలో ఓ మహిళ ఆత్మహత్య చేసుకున్నది. కుటుంబ సభ్యులు, పోలీసుల వివరాల ప్రకారం.. బుడగ జంగం కాలనీకి చెందిన గంధం రామక్క (50) ఇంట్లో కొండపర్తి మురళి గతంలో అద్దెకు ఉన్నాడు. ఐదేళ్ల క్రితం రామక్కను తమ ఇంటి పత్రాలు ఇవ్వాలని అడిగి, ఆ పత్రాలతో ఓ బ్యాంక్‌లో లోన్ తీసుకున్నాడు. దీంతో ఇద్దరి మధ్య గొడవలు మొదలయ్యాయి. కాగా, ఇటీవల మురళి, అంకూస్ అనే వ్యక్తులు తమ ఇల్లు బ్యాంకు వాళ్లు జుప్తు చేస్తారని తెలుపగా, రామక్క మనస్తాపం చెందింది. ఇంట్లోనే ఉరేసుకొని చనిపోయింది. మృతురాలి భర్త సారయ్య ఫిర్యాదు మేరకు మురళి, అంకూస్‌లపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

పవర్‌లిఫ్టింగ్ పోటీల్లో రజత పతకం

కొత్తపల్లి, డిసెంబర్ 19 : ఢిల్లీలోని సర్దార్ సింగ్ స్టేడియంలో ఈ నెల 16 నుంచి 19 వరకు నిర్వహించిన 41వ ఫెడరేషన్ కప్ చాంపియన్‌షిప్‌లో కరీంనగర్‌కు చెందిన తుడి సిరిచందన అద్భుత ప్రతిభ కనబరిచి రజత పతకం సాధించింది. తెలంగాణ రాష్ట్రం తరుపున పోటీల్లో పాల్గొన్న సిరిచందన 52 కేజీల విభాగంలో 330 కేజీల బరువు ఎత్తి రెండవ స్థానంలో నిలిచి రజత పతకం కైవసం చేసుకుంది. దీనితో మే 5 నుంచి 11 వరకు కేరళ రాష్టరంలో జరిగే ఏషియన్ పవర్ లిఫ్టింగ్ చాంఫీయన్‌షిప్ పోటీలకు అర్హత సాధించింది.

పీఆర్‌టీయూ టీజీ జిల్లా అసోసియేట్ అధ్యక్షురాలిగా గంట సుజాత

కొత్తపల్లి, డిసెంబర్ 19 : కొత్తపల్లి మండలంలోని ఎలగందల్ ప్రాథమిక పాఠశాలలో ఎస్జీటీగా విధులు నిర్వర్తిస్తున్న గంట సుజాత పీఆర్‌టీయూ తెలంగాణ కరీంనగర్ జిల్లా అసోసియేట్ అధ్యక్షురాలిగా నియమిస్తున్నట్లు అధ్యక్షులు గోనె శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కేతిరి తిరుపతిరెడ్డిలు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. జిల్లా అసోసియేట్ అధ్యక్షురాలిగా ఎన్నికైన గంట సుజాతను పీఆర్‌టీయూ నాయకులు అభినందించారు.

విద్యాబోధనలో మెరుగైన ఫలితాలకు కృషి చేయాలి

రామడుగు, డిసెంబర్ 19 : విద్యాబోధన లో ఉపాధ్యాయులు మరింత మెరుగైన ఫలితాలకు అహర్నిశలు కృషి చేయాల్సినవసరం ఉందని సమగ్రశిక్ష అభియాన్ జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి కర్ర అశోక్‌రెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో రామడుగు, గంగాధర మండలాల ప్రభుత్వ పాఠశాలల సాంఘికశాస్త్ర ఉపాధ్యాయులకు గురువారం నిర్వహించిన స్కూల్ కాంప్లెక్స్ సమావేశాల్లో మండల విద్యాధికారి అంబటి వేణుకుమార్‌తో కలిసి హాజరయ్యారు. ఇక్కడ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మజ, ఆర్పీలు అవధూత శ్రీనివాస్, వెలుముల రవీందర్‌రెడ్డి, రెండు మండలాలు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సీఎం కప్ రాష్ట్ర స్థాయి పోటీల్లో సాధన స్కూల్ విద్యార్థులు

రాష్టస్థాయి పోటీలకు సాధన స్కూల్ విద్యార్థులు

కొత్తపల్లి, డిసెంబర్ 19: కరీంనగర్ జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన జిల్లా స్థాయి సీఎం కప్ క్రీడల పోటీల్లో సాధన స్కూల్ విద్యార్థులు ప్రతిభ చూపారు. జూడో క్రీడలో పదో తరగతి విద్యార్థి ఎన్ శ్రీ హర్ష బంగారు పతకం గెలుచుకుని, తొమ్మిదో తరగతి విద్యార్థిని ఆర్ దేవర్షిత కిక్ బాక్సింగ్‌లో బంగారు పతకం సాధించి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారని, జూడోలో ముగ్గురు విద్యార్థులు (డీ రఘురాం, కే సుశాంత్ ,ఎన్ శ్రీ వర్షిత్) వెండి పతకాలు, ఆరుగురు విద్యార్థులు (జీ మణి వర్ధన్, బీ విజయ్ మోహన్, ఎస్ వినయ్, జే రిషిత్ రావు , పీ ఆర్యన్ వర్ధన్, వై యశ్వంత్ రావ్) కాంస్య పతకాలను సాధించి తమ క్రీడా సామర్థ్యాన్ని ప్రదర్శించారని సాధన స్కూల్ చైర్మన్ సీహెచ్ శ్రీనివాసరావు తెలిపారు. పతక విజేతల విజయాన్ని సాధన పాఠశాల చైర్మన్ సీహెచ్ శ్రీనివాస్ రావు ప్రొత్సహించి, వారికి స్కూల్ అసెంబ్లీలో ప్రత్యేక సత్కారం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్, పాఠశా ప్రిన్సిపాల్ వీ కుమారస్వామి, ప్రైమరీ ప్రిన్సిపాల్ ధనలక్ష్మి స్కూల్ వ్యాయామ ఉపాధ్యాయుడు నరేందర్, ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు విజేతలకు అభినందనలు తెలిపారు. మరిన్ని ఉన్నత స్థాయిలో విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

వీధి వ్యాపారులను ఇబ్బంది పెట్టకండి: కేంద్ర మంత్రి బండి

కార్పొరేషన్, డిసెంబర్ 19 : కరీంనగర్‌లో వీధి వ్యాపారులను వేధిస్తున్నారని పేర్కొంటూ ఈరోజు పెద్ద ఎత్తున వీధి వ్యాపారులు ధర్నా చేయడంపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ స్పందించారు. పార్లమెంట్ సమావేశాల్లో భాగంగా ఢిల్లీలో బిజీబిజీగా కేంద్ర మంత్రి ఉన్నారు. అయితే వీధి వ్యాపారుల ధర్నా చేస్తున్న విషయాన్ని స్థానిక బీజేపీ నేతలు ఆయన దృష్టికి తీసుకొచ్చిన వెంటనే కరీంనగర్ పోలీస్ కమిషనర్, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌కు ఫోన్ చేశారు. పొట్ట కూటి కోసం వీధుల్లో వ్యాపారం చేసుకుంటున్న వాళ్ల వస్తువులను స్వాధీనం చేసుకుంటూ, ఫైన్లు వేస్తూ ఇబ్బంది పెడుతున్న విషయాన్ని వారి దృష్టికి తీసుకొచ్చారు. 'వాళ్లంతా రెక్కాడితే డొక్కాడనోళ్లు ఫైన్ల పేరుతో వేధించకండి. వాళ్ల పొట్టకొట్టేలా వ్యవహరించకండి. మానవతా ధ్రుక్పథంతో వ్యవహరించి వాళ్లతో సామరస్యపూర్వకంగా మెలగండి' అని కోరారు. ట్రాఫిక్‌కు ఇబ్బంది లేకుండా ఉండేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు.

బాలికల గురుకుల కళాశాలకు రెండు గ్లీజర్లు అందజేత

చొప్పదండి,డిసెంబర్19ః పట్టణంలోని సాంఘిక సంక్షేమ శాఖ బాలికల గురుకుల కళాశాలకు రెండు గీజర్లను మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేశ్ అందజేశారు. ఎమ్మెల్యే సత్యం సూచన మేరకు ఆయన స్పందించి, గురుకుల బాలికల విద్యార్థుల కోసం 50 లీటర్ల కెపాసిటీ గల రెండు గ్లిజర్లను గురువారం కళాశాల ప్రిన్సిపల్ స్వాతికి అందజేశారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు కొట్టె అశోక్ పెరుమండ్ల మానస –గంగయ్య గౌడ్, కాంగ్రెస్ పట్టణ శాఖ అధ్యక్షులు నిజానపురం చందు నాయకులు బండారి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

కబడ్డీ కోచింగ్ క్యాంపు ప్రారంభం

కొత్తపల్లి, డిసెంబర్ 19 : జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నగరంలోని డా బీఆర్ అంబేద్కర్‌స్టేడియంలో ఏర్పాటు చేసిన బాలబాలికల కోచింగ్ క్యాంపును అధ్యక్షుడు డాక్టర్ చెన్నాడి అమిత్‌కుమార్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 22 నుంచి 25 వరకు హైదరాబాద్‌లోని హకీంపేటలో జరిగే రాష్ట్రస్థాయి బాలికల కబడ్డీ పోటీలు, 27 నుంచి 30 వరకు జనగాంలో జరిగే రాష్ట్రస్థాయి బాలుర కబడ్డీ పోటీల్లో జిల్లా జట్టు క్రీడాకారులు సత్తాచాటి మొదటిస్థానంలో నిలువాలన్నారు. ఈ కార్యక్రమంలో కబడ్డీ అసోసియేషన్ వైస్ చైర్మన్ అనూక రావు, వర్కింగ్ ప్రెసిడెంట్ సంపత్‌రావు, సెక్రటరీ మల్లేష్‌గౌడ్, వైస్ ప్రెసిడెంట్ సునీల్‌రెడ్డి, ఆర్గనైజ్ సెక్రెటరీ సుధాకర్ పాల్గొన్నారు.